
నేటి దినపత్రిక
సూర్య అన్నమయ్య
www.suryaa.com
మంగళవారం | 24 జూన్ 2025
పేజీలు 8

# గంజాయి బ్యాచ్‌కి ఉన్న విలువ సామాన్యుల ప్రాణాలకు లేదా?

- -ప్రాణాలంటే లెక్కలేని వ్యక్తి నాయకుడా,
- -హత్య, శవ రాజకీయాలు చెయ్యడంలో జగన్ రెడ్డి దిట్ట
- -కార్యకర్తలను రెచ్చగొట్టి వారి జీవితాలను నాశనం చెయ్యడమే జగన్ లక్ష్యం
- -జగన్ రెడ్డిపై ధ్వజమెత్తిన జగన్ రాజు



**రాజంపేట,మేజర్ న్యూస్:** ఆ నాయకునికి మానవత్వం ఉండదు,, బాధ్యత అసలే ఉండదు, కేవలం తమ స్వార్థం కోసం కార్యకర్తలను రెచ్చగొడుతూ వారి భవిష్యత్తు ఆడుకుంటూ శవ రాజకీయాలు చేయడంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయారని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం రాజంపేట టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నమ్ముకున్న వారికి భరోసా ఇవ్వలేనీ నాయకుడే జగన్ రెడ్డి అని,నాయకుడు వ్యవహరించినట్లే కార్యకర్తలు వ్యవహరిస్తారనే జ్ఞానం కూడా లేదా జగన్ రెడ్డి అని ఆయన ప్రశ్నించారు. తన పర్యటనలో ఇద్దరు చనిపోయినా కనీస పశ్చాతాపంలేని వ్యక్తి నాయకుడు ఎలా అవుతాడని, చనిపోయారు అని తెలిపిన కనీసం పరామర్శించక పోవడం జగన్ నైజం ఏమిటో అర్థమవుతుందా అని ఎద్దేవా చేశారు.గంజాయి,బ్లేడ్ బ్యాచ్లకు పరామర్శలు యాత్రలు చేసి నాయకుడుకి సామాన్యుల మిగతా 2లో







# "నల్లత్రాచులకు" నాద స్వరం

'వానపాములపై' విష ప్రయోగం

- కబ్జాదారుల సూచనల మేరకు హక్కుదారులకు నోటీసులు
- "సూర్య" రాసిందేంటి? తహసీల్దారు చేసిందేంటి?

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:**
భూకబ్జాలకు పేరు మోసిన పెనగలూరు మండలంలో కబ్జాదారులకు కొమ్ము కాస్తున్న కొందరు రెవెన్యూ అధికారులు తెలివిమీరి విధులు నిర్వర్తిస్తున్నారు. నల్లపురెడ్డిపల్లె రెవెన్యూ గ్రామంలో ఒక్కో కుటుంబం పేరిట వందల ఎకరాల ప్రభుత్వ భూములను ఆన్లైన్లో ఎక్కించారని "నేటి దినపత్రిక సూర్య" ఈ నెల 2వ తేదీ ఒక కథనం ప్రచురించింది. అందులో ముఖ్యంగా 1070 సర్వే నెంబర్లోని ప్రభుత్వ భూమి, 39 సర్వే నెంబర్లోని చెరువు గురించి ప్రస్తావించడం జరిగింది. ప్రభుత్వాలు పేదల పేరుతో పట్టాలిచ్చినా అవి పెద్దల పేర్లతో దర్శనం ఇస్తుండటాన్నీ ప్రస్తావించింది. అయితే తహసీల్దారు వీటిగురించి పట్టించుకోకుండా తమ పట్టాలను విక్రయించుకున్న కొందరు పేదలకు నోటీసులు ఇచ్చారు. అది కూడా పెద్దపెద్ద కబ్జాదారులు సూచించిన వాళ్లకే ఇచ్చారు. పైగా తాము ఉద్దేశ్యపూర్వకంగా ఇవ్వలేదని, సూర్యపత్రిక వాళ్లు వార్తరాశారు మిగతా 2లో




# సుపరిపాలనలో తొలి అడుగు భేష్

**-టిడిపి రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్**

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** సుపరిపాలనలో తొలి ఏడాది తొలి అడుగుభేష్ అని రాష్ట్ర టిడిపి సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ తెలియజేశారు. సోమవారం అమరావతిలో సుపరిపాలనలో తొలి అడుగు పేరిట ఏడాది పాలనపై ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. జ్యోతిప్రజ్వలన చేసి సదస్సును చంద్రబాబు, పవన్ కళ్యాణ్, పురంధరేశ్వరి, లోకేష్. ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీఎస్, ఉన్నతాధికారులు, హెచ్వోడీలు, జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు హాజరయ్యారు. అలాగే సదస్సుకు వివిధ కార్పోరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్లు హాజరయ్యారు.ఏడాది సంక్షేమంపై సమీక్ష, అభివృద్ధిపై అవలోకనం, భవిష్యత్ కార్యాచరణపై చర్చ నిర్వహించారు. మొదటి ఏడాదిలో జరిగిన అభివృద్ధి సంక్షేమం వివరించి, రెండో ఏడాది లక్ష్యాలపై సమావేశంలో చర్చ నిర్వహించారు. అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులతో తొలిసారి భిన్నంగా ఈ కార్యక్రమం జరగడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాజధాని అమరావతిలో సచివాలయం వెనుక భాగంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై "సుపరిపాలనలో తొలి అడుగు" పేరిట సమావేశం లో పలు అంశాలపై చర్చించి భవిష్యత్తులో చేపట్టవలసిన కార్యక్రమాలపై ప్రతి ఒక్కరూ తమ అభిప్రాయాలతో పాటు ఆశయాలను వ్యక్తపరిచారు.



# ప్రవేటు విద్యాసంస్థలపై కరువైన పర్యవేక్షణ..

- - ఇష్టారాజ్యంగా ఫీజు వసూలు
- - సకలం వారి వద్ద కొనాలి
- - పర్యవేక్షించాల్సిన అధికారి లేక పోవడం వారికి వరం
- - మండల విద్యాశాఖ అధికారికి సంబంధం లేదంట
- - పోటీ పడి ఫీజులు పెంచుతున్న పాఠశాలలు

**నందలూరు, మేజర్ న్యూస్:**విద్య అనేది ప్రతి ఒక్కరి హక్కుగా రాజ్యాంగం కల్పించినప్పటికీ దానిని పొందడంలో తారతమ్యాలు కనబడుతున్నాయి. వివరల్లోనికి వెళితే.. మండలం లోని ప్రాథమిక విద్యనుంది ప్రవేటు విద్యాసంస్థల అధినేతలు వారికి నచ్చినవిధంగా ఒక్కొక పాఠశాల ఒక్కో విధంగా ఫీజులు వసూలు చేస్తూ చిన్న, మధ్య తరగతి వారి నడ్డి విరుస్తున్నాయి. ఈ పోటీ ప్రపంచంలో మంచి ఉద్యోగాలు పొందాలన్న ఇంగ్లీష్ మీడియంలో చదివితే వస్తాయని అది ప్రభుత్వ పాఠశాల నందు సరైన విద్య అందించడం లేదని సామాన్యులు ప్రవేటు విద్యాలయాలపై మగ్గుచుపడంతో అదే అదునుగా ప్రవేటు యాజమాన్యం దొరికినంత దోచుకోవడం మొదలు పెట్టారు. ప్రవేటు పాఠశాలలో విద్యార్థులు చేరితే వారి వద్దనే పెన్సిల్ దగ్గర నుండి ప్రతిదీ కొన్నాలి. వారు చెప్పిన ధరకు తక్కువ కాకూడదు. అలా కాదని బయట కొంటే వారిని పాఠశాలలో వేరే ఇబ్బందులు తప్పవు. ఈ విధంగా జరుగుతుంటే పాఠశాల స్థిగతులను పర్యవేక్షించాల్సిన అధికారులు లేక పోవడం ప్రవేటు పాఠశాలలు ఇష్టానుసారంగా తయారు ఐపోయింది. ఫీజులు పెంచారు, సరే దానికి తగున్నట్లుగా పాఠశాల లో పని చేసే ఉపాధ్యాయులకు జీతాలు ఇస్తారా మిగతా 2లో



# రైల్వే కోడూరులో తలక్రిందులుగా వైసీపీ

## - కనిపించని మండల ఇన్‌చార్జిలు

## -దిక్కు తోచక తేల్చుకోలేకపోతున్న వైసీపీ శ్రేణులు

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరులో వైయస్సార్సీపి ఎన్నికల తర్వాత వైసిపి కి సంబంధించిన మండల స్థాయి లీడర్లు కొంతమంది వైసిపి కార్యాలయానికి రాకుండా దుమ్మా కొడుతున్నారని ఆదివారం ఎంపీ మిథున్ రెడ్డి కార్యక్రమానికి కూడా హాజరుకాకుండా ఉండడంతో కొంతమంది వైసిపి కార్యకర్తలలో విస్మయానికి గురయ్యారు. దీనిపై కొంతమంది గుసగుస లాడుకుంటూ ఎందుకు కార్యాలయానికి కార్యక్రమాలకు హాజరుకాకుండా పోతున్నారో అర్థం కావడం లేదని కార్యకర్తలలో చర్చించుకోవడం జరుగుతున్నది. ముఖ్యంగా కొంతమంది మూల స్తంభాల నాయకులు ఒక నాయకుడుపై తీవ్రస్థాయిలో అలిగి మనస్థాపం చెంది పార్టీ అధిష్ఠానం ఏర్పాటుచేసిన కార్యక్రమాల్లో కూడా పాల్గొనడం లేదని కార్యకర్తలలో కొంత తీవ్ర అసంతృప్తిని మిగిల్చిందని చర్చించుకుంటున్నారు. రైల్వే కోడూరు వైసిపిలో పూర్తిగా కార్యకర్తలు దిక్కుతోచని పరిస్థితుల్లో మాట్లాడుతున్నారని ఎటు పావాలో అర్థం కానిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని కూడా కార్యకర్తలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. అయితే ఈ తతంగం అంతా ఒక నాయకుడు పై అసంతృప్తితోనే ఈ వ్యవహారం నడుస్తున్నదని కొంతమంది బహిరంగంగా స్థానిక ఎంపీ మిథున్ రెడ్డి నివాసంలో ఫిర్యాదులు చేసినట్టు కూడా తెలిసిందిలే అని అంటున్నారు.కొంతమంది నాయకులు, కార్యకర్తలు ఎన్నికల తర్వాత ఎటు వెళ్ళాలో అర్థంకాని స్థితిలో ఉండడం పార్టీ మారాల వద్ద అన్న కోణంలో కూడా కొంత మండలంలో చర్చలు జరుగుతున్నాయి. స్థానిక ఎంపీ మిథున్ రెడ్డి ఆదివారం మండలంలోని వైసీపీ కార్యాలయానికి వచ్చిన సందర్భంలో ఓబులవారిపల్లె, పుల్లంపేట, చిట్వేలి మండలాలకు చెందిన నాయకులు రాకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నదని ఎటు పోవాలో అర్థం కాని స్థితిలో వైసిపి కార్యకర్తలలో మనోభావాలలో చర్చించుకుంటున్నారు. గత ఎన్నికల ముందు నుంచి కూడా ఒక ప్రజాప్రతినిధి ఎటువంటి సహాయం, ఎలాంటి పనులను చేయలేదని అందుకే ఇక్కడ వైసీపీ ఓటమి చవిచూసిందని అసంతృప్తి తో కార్యకర్తలు వేరే వర్గానికి ఓట్లు వేసి ఆనందాన్ని పొందారని చర్చించుకుంటున్నారు. ఓబులవారిపల్లి మండలం మంగంపేట పరిధిలో ఉన్న చిరుద్యోగులను ఒక్కసారిగా తీసివేయడంతో ఆ ఉద్యోగులు కూడా ఒకింత ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ ఇక మా ఉద్యోగాల పరిస్థితి అంతేనా అన్న కోణంలో కూడా చర్చించుకుంటున్నారు. ముఖ్యంగా గత 15 సంవత్సరాలుగా అధికారంలో ఉండి కూడా కార్యకర్తలను నాయకులను సక్రమంగా గౌరవించి వారిని చక్కగా చూసుకుని ఉంటే తప్పక వైసిపి కోడూరు నియోజకవర్గంలో జండా ఎగిరేదని అయితే అందుకు తలకిందులుగా అవడంతో రైల్వే కోడూరు నియోజకవర్గంలోని కార్యకర్తలు లీడర్లు ఎటు పోల్చుకోలేక ఎవరి వద్దకు వెళ్లాలో ఎటు పోవాలో అర్థం కాని స్థితిలో ఉన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పులివెందుల తర్వాత రైల్వే కోడూరు నియోజకవర్గం రెండో పులివెందులగా భావిస్తున్న సందర్భంలో కార్యకర్తలకు భరోసానిచ్చి ఇక్కడ ఆపరేషన్ ఆకర్ష్ చేపట్టకపోతే గతంలో టిడిపి 20 సంవత్సరాలుగా ఏలుబడిగా కోడూరు మారిపోతుందని రాజకీయ సమీకరణలు తెలియజేస్తున్నాయని భావిస్తున్నారు.

# హామీలను విస్మరించిన కూటమి ప్రభుత్వం

## - కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ విమర్శలు

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మిత్రపక్షం సిపిఐ ఆధ్వర్యంలో మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద చేపట్టిన నిరసనకు ఎస్.రెడ్డి సాహెబ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీతో పొత్తులో ఉన్న టీడీపీకి ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ పరం చేసే దుర్బుద్ధి అలవడిందన్నారు.అందుకే ధర్మాసుపత్రిని పీపీపీ విధానంలోకి తెచ్చి ప్రైవేటు అజమాయిషీని పేదల ఆరోగ్యంపై రుద్దడానికి ఏర్పాట్లు చేస్తున్నారన్నారు.మదనపల్లె జిల్లా ఊసే ఎత్తలేదని,బి.టి.కళాశాలను విశ్వవిద్యాలయం చేయు హామీని గాలికి వదిలేశారని,మెడికల్ కాలేజీని వచ్చే సంవత్సరంలోనైనా పేద విద్యార్థులకు అందుబాటులోకి వస్తుందా అనేది ప్రభుత్వమే చెప్పాలన్నారు.చిప్పిలి సమ్మర్ స్టోరేజ్,పట్టణంలో ట్రాఫిక్ సమస్య,ఇందిరమ్మ కాలనీలలో రోడ్లు కాలువలు,ప్రభుత్వం ఇప్పటికైనా ప్రజల కోసం పని ప్రారంభించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మీనాకుమారి,రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షులు ఎస్.కే.బాషా,మహమ్మద్ షరీఫ్,మైనారిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఖాదర్ బాషా,ఈశ్వరమ్మ,రవీంద్ర,శరత్ కుమార్ రెడ్డి,మహమ్మద్ అలీ, మహబూబ్ పీర్,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రవేటు విద్యాసంస్థలపై కరువైన పర్యవేక్షణ

**(మొదటి పేజీ తరువాయి)**అది లేదు. ఉపాధ్యాయ వృత్తి చేసే వారికి సంబంధించిన అనుభవం, అర్హత ఉన్న వాలను ఎంపిక చేసుకోరు, ప్రజలు రంగులు పూసిన గోడలను చూసి లోపల ఏదో గొప్పగా ఉన్న పాఠశాల అని అడ్మిషన్ చేస్తారు. ప్రవేటు పాఠశాలలు వారి అభివృద్ధి కోసం పోటీ పడుతున్నారు తప్ప విద్యార్థుల కోసం ప్రయత్నాలు చేయడం లేదు. వంద మంది లో 10 విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తే అది తమ ఘనతగా ప్రచారం చేసుకోవడం పరిపాటిగా మారింది. ప్రతి విద్యా సంవత్సరం ప్రారంభ దశలో మండల విద్యాశాఖ అధికారులు ప్రవేటు పాఠశాల స్థితి గతులు పర్యవేక్షించాలి , కానీ అలా జరగడం లేదు. నందలూరు మండలం నకు ఇద్దరు విద్యాశాఖ అధికారులు ఉన్నారు. వారు ఎప్పుడైనా ప్రవేటు పాఠశాలలు తనిఖీలు చేశారా..? అంటే లేదు అనే సమాధానం వస్తుంది.

**విద్యా శాఖ అధికారిని వివరణ కోరగా...**

ప్రవేటు పాఠశాలలు జిల్లా విద్యాశాఖ అధికారి నుండి అనుమతులు తీసుకుంటాయి అని, పాఠశాల కు సంబంధించి అన్ని విషయాలలో జిల్లా అధికారులు చూస్తారని , మాకు ప్రవేటు పాఠశాల తనిఖీ చేసే అధికారం లేదని విద్యా శాఖ అధికారి నాగయ్య తెలిపారు.

# గంజాయి బ్యాచ్‌కి ఉన్న విలువ సామాన్యుల ప్రాణాలకు లేదా?

**(మొదటి పేజీ తరువాయి)**భద్రత ఎలా అర్థమవుతుందని ఆయన ప్రశ్నించారు. హత్యా, శవ రాజకీయాలతో సాధించేదేమిటి,కార్యకర్తల కంటే గంజాయి బ్యాచే ముఖ్యమా,చనిపోయిన వారిని పక్కకు ఈడ్చి జేజేలు కొట్టించుకోవడం నాయకుని లక్షణమా, కార్యకర్తల బెదిరింపులను కూడా సమర్థిస్తున్న సైకో మనస్తత్వాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు.జగన్ ప్రచార ఆర్భాటానికి వృద్ధుడు బలయ్యాడనీ, సకాలంలో వైద్యం అందించి ఉంటే బతికేవాడు అని,ప్రమాదంపై పక్షపాతం లేకుండా దిగజారుడు రాజకీయాలు చెయ్యడం జగన్ కే చెల్లిందని, మీరుచేసే దిగజారుడు రాజకీయాలు ప్రజలు గమనిస్తున్నారనీ, సొంత బాబాయ్‌నే లేపేసినోడికి ప్రజలు ఒక లెక్కా అని, జగన్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.





# యువత పోరు విజయవంతం

**రాయచోటి,మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపుమేరకు రాష్ట్రంలోని కలెక్టరేట్లు వద్ద తలపెట్టిన యువత పోరులో భాగంగా సోమవారం రాయచోటి కలెక్టర్ కార్యాలయం నందు జరిగిన యువత పోరు కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి స్టేట్ ప్రచార వర్కింగ్ కమిటీ సభ్యులు హరిప్రసాద్ రెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు శివారెడ్డి మరియు స్టూడెంట్ విభాగం అధ్యక్షులు కిషోర్ లతో కలసి డీఆర్సీసీ సభ్యులు, రాయలసీమ బూత్ కమిటీ సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# డిప్యూటీ తహసీల్దార్‌ను సన్మానించిన మాల మహానాడు నాయకులు

**కలికిరి మేజర్ న్యూస్:** డిప్యూటీ తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన సయ్యద్ హుస్సేన్ ను సోమవారం మాల మహానాడు రాయలసీమ కన్వీనర్ యమాల చంద్రయ్య, ఉపాధ్యక్షుడు గుండా మనోహర్,రాష్ట్ర అధికార ప్రతినిధులు కలికిరి వి. హరి, మల్లెల మోహన్, శ్రీనివాసులు పూల బొకేతో,శాలువాతో సన్మానించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని ఎస్సీలకు సంబంధించిన టువంటి సమస్యలను కృతజ్ఞతన పరిష్కారం చేయాలని సమస్యకు తగిన న్యాయం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.



# "నల్లత్రాచులకు" నాద స్వరం

**(మొదటి పేజీ తరువాయి)**కాబట్టి ఇస్తున్నామని అర్థం వచ్చేలా అందులో పత్రిక పేరు కూడా రాశారు. అవినీతి, అక్రమాలపైనా, భూకబ్జాలపైనా అసంఖ్యాకమైన వార్తలు ప్రచురిస్తున్న సూర్య పత్రికపై జనాల్లో వ్యతిరేక భావనను రేకెత్తించడానికే ఈ విధమైన తెలివితేటలు ఉపయోగించారని విశ్లేషకులు విమర్శిస్తున్నారు. బడా బడా కబ్జాదారులు అందరూ కలిసి డబ్బులు వెదజల్లుతుండటంతోపాటు రాజకీయ పలుకుబడి కూడా బలంగా ఉపయోగించి అధికారులను లొంగదీసుకుని తమ ఇష్టారాజ్యంగా రెవెన్యూ యంత్రాంగాన్ని ఆడిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ గ్రామంలో కబ్జాలపై ఎన్ని ఫిర్యాదులు చేసినా ఫలితం ఉండటం లేదన్నారు. ఈ ఒక్క గ్రామంలోనే వందల ఎకరాలు చదును చేసి సాగుకు సిద్ధం చేశారని సాక్ష్యాధారాలతో సహా ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని, ఒకవేళ చర్యలు తీసుకోవాలని పైనుంచి ఒత్తిడి వస్తే దాన్ని మిస్ ఫైర్ చేసేందుకు (తప్పు దారి పట్టించేందుకు) పేదసాదలపై ప్రతాపం చూపిస్తున్నారని ఆగ్రహిస్తున్నారు. ఈ స్థాయి అక్రమాలను అరికట్టలంటే అధికార పార్టీ పైస్థాయి నాయకులు, జిల్లా అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించక తప్పదని చెబుతున్నారు.

**దైవర్ట్ రిపోర్టులకు కేరాఫ్ అడ్రస్ పెనగలూరు**

పత్రికల్లో వచ్చిన దానికి, ఫిర్యాదుదారులు ఇచ్చిన దానికి పూర్తి భిన్నంగా రిపోర్టులు ఇస్తూ ఉన్నతాధికారులను కూడా బురిడీ కొట్టించడంలో పెనగలూరు రెవెన్యూ అధికారులు ఆరితేరిపోయారని స్పష్టంగా అర్థమవుతుంది. అసలు సమస్యను పక్కనపెట్టి, కబ్జాదారులను సంరక్షించేలా ప్రభుత్వం నుండి పట్టాలు పొంది, ఆర్థిక ఇబ్బందులతోనూ ఇతర కారణాలతోనూ వేరొకరికి తమ భూమిని బదలాయించిన వారిపై చర్యలు తీసుకునేందుకు నోటీసులు ఇచ్చిన అధికారులు మరి అదే నోటీసులు ప్రభుత్వ భూములను వందల ఎకరాలుగా తమ సొంత జాగీర్లా అమ్ముకుంటున్న వారిపై ఎందుకు నోటీసులు ఇవ్వడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఒకవేళ పిఓటి నోటీసులు ఇవ్వవలసి వస్తే అదే రెవిన్యూ గ్రామంలో వందల ఎకరాల డీకేటి భూములను తమ పేర మార్చుకున్న పెద్ద మనుషులు చాలామంది ఉన్న మరి వారి జోలికి ఎందుకు వెళ్లలేదు చెప్పవలసిన అవసరం రెవెన్యూ అధికారులకు ఉంది. దీనికి తోడు సమస్య ఉన్న రెవిన్యూ గ్రామానికి సంబంధించి కొంతమంది వ్యక్తులు నోటీసులు ఇచ్చే ముందు రోజులకు కూడా తాహసీల్దార్ కార్యాలయంలోనే తిష్ట వేసి తమను రక్షించుకునేందుకు ఇతరులకు నోటీసులు ఇచ్చేలా చర్యలు తీసుకున్నారని ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. మరి వందల ఎకరాలు మింగేసిన మన కొండలను వదిలేసి, ప్రభుత్వం నిబంధనల మేర ఇచ్చిన పట్టాలను తమ అవసరాలకు అమ్ముకున్న వారికి పి ఓ టి నోటీసులు ఇస్తున్న అధికారులు మరి అదే రెవెన్యూ గ్రామంలో భారీగా భూములు ఉన్న నాయకులకు కూడా నోటీసులు ఇచ్చి స్వాధీనం చేసుకునే దమ్ము ఉందా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. అయినా అమాయకులపై అధికారులు ప్రతాపం చూపుతారు కానీ పెద్ద పెద్ద వారి జోలికి మాత్రం వెళ్లరని మరోసారి పెనగలూరు మండలంలోని రెవెన్యూ అధికారులు నిరూపిస్తున్నారు. మరి మీరు పని చేస్తుంది ప్రజల కోసమా లేక పెద్దల కోసం వీరు తీసుకునే చర్యలపై ఆధారపడి ఉంటుంది.

# పీలేరులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉన్నట్లా లేనట్లా ?

**పీలేరు మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉన్నట్లా లేనట్లా ? సందేహాలు వస్తున్నాయి. గత పది సంవత్సరాలుగా టిడిపి అధికారానికి దూరంగా ఉన్నది. 2014 నుండి 2019 వరకు కాంగ్రెస్ పార్టీకి చెందిన చింతల రామచంద్ర రెడ్డి శాసనసభ్యుడిగా ఉన్నారు. తరువాత 2019 నుండి 2024 వరకు వైఎస్ఆర్ సిపి కి చెందిన అభ్యర్థులు శాసనసభ్యుడుగా చింతల రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీగా వెంకటమిథన్ రెడ్డి ఉన్నారు.మే 2024 లో జరిగిన ఎన్నికలలో చింతల రామచంద్రారెడ్డి ఓటమి పొందగా మళ్లీ ఎంపీగా మిథున్ రెడ్డి గెలుపొందారు. ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో నియోజకవర్గానికి చెందిన నాయకులు వారి అండదండలతో ఇసుక, మట్టి, ఇంటి స్థలాలు, ప్రభుత్వ భూములు దోచుకొని కోట్ల రూపాయలు సంపాదించుకున్నారు. సుమారు 12 మంది రాష్ట్రస్థాయి డైరెక్టర్లు పదవులను పొందారు. వీరందరూ పదవులను, చింతల రామచంద్రారెడ్డిని, ఎంపీ మిథున్ రెడ్డిని అడ్డం పెట్టుకుని ఎన్నో అరాచకాలు చేశారు. ఎర్రగుంటపల్లి మాజీ ఎంపీటీసీ తిరుపతి రోడ్డులో ప్రభుత్వ భూములు ఆక్రమించుకొని పక్కా భవనాలు ఏర్పాటు చేసుకున్నారు. చింతల సమీప బంధువు మదనపల్లిలో కాపురం ఉన్న మాజీ డైరెక్టర్ ఆక్రమ సంపాదనకు అడ్డు లేకపోయింది. కడప రోడ్డు కావలిపల్లికి చెందిన ఇద్దరు యువ నాయకులు సంపాదన కూడా కోట్లల్లో ఉన్నది. ప్రతి కార్యాలయంలో వీరందరూ ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శనం ఇచ్చేవారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత వీరందరూ తెరమరుగయ్యారు. చింతల రామచంద్రారెడ్డి కూడా ఇంటికే పరిమితమయ్యారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మహన్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశారు. దర్జీ పనివారికి, ఆటో కార్మికులకు, రజకులకు, కుమ్మరులకు, ప్రతి సంవత్సరం ఆర్థిక సహాయం చేశారు. ఇదే కాకుండా ఎన్నో అభివృద్ధి పనులు చేశారు. ఈ విషయాలన్నీ ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత వీరిపై ఉన్నది అయితే ఒక్కరు కూడా కలుగునుండి బయటకి రావడం లేదు. వీరందరూ ఒక పీలేరు మండలంలోనే సుమారు 27 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుని అమ్ముకొని సొమ్ము చేసుకున్నారు. కే విపల్లి కి చెందిన ఒక యువ నాయకుని అక్రమ సంపాదన కోట్లల్లో ఉన్నది. ఈ మండలంలో ఆయన చేసిన దురాగతాలు ఇన్ని అన్ని కావు. టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన హైదరాబాదుకు వెళ్ళిపోయాడు. వైసిపి పాలనలోనే టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ప్రస్తుత పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ధైర్యంగా ముందుకు వచ్చి భూ పోరాటాన్ని సాగించి సుమారు వెయ్యి కోట్లు విలువచేసే ప్రభుత్వ భూములను కాపాడారు.

# దళితుల సమస్యలపై తహసీల్దార్ ఫిర్యాదు
## - గుర్రం నారాయణ

**పీలేరు మేజర్ న్యూస్:** స్మశాన వాటికలు వంకలు దురాక్రమణ పై పీలేరు తాసిల్దార్ ఎం శివకుమార్‌కి అఖిలభారత మాల సంఘాల జేఏసీ నాయకులు సోమవారం ఫిర్యాదు చేశారు. దొడ్డిపల్లి పంచాయతీ బండమీద దళితవాడ గ్రామానికి దక్షిణ భాగాన పడమర నాగప్ప చెరువు ఉన్నది నాగప్ప చెరువు నుండి మొరవ పోతే ఆ కాలువ పెంచే నదిలోకి కలుస్తుంది. గతంలో 2021, 22 కొంతమంది అగ్రకులస్తులు పూర్తిగా వంక పసల మంద కబ్జా చేశారు .వర్షాలు కురిస్తే బండమీద హరిజనవాడ పూర్తిగా ముంపుకు గురి అవుతుంది గతంలో రెవెన్యూ వారికి పలుమార్లు ఫిర్యాదు చేయడం జరిగినది కానీ ఎటువంటి స్పందన రాలేదు. బాలం వారి పల్లి పంచాయతీ నాలే వాండ్లపల్లి ఎస్సీ కాలనీ కాలనీకి దొడ్డిపల్లి పంచాయతీ సరిహద్దు పంచాయతీగా కాను 70 సెంట్లు దొడ్డిపల్లి పంచాయతీలో రెవెన్యూ వారు స్మశానానికి కేటాయించబడినది . అయినా ఇప్పుడు కొంతమంది దురాక్రమించడం జరిగింది. గోడరేవుపల్లి పంచాయతీ సర్వే నెంబర్ 455 లో రెండు ఎకరాలు గోడరేవుపల్లి మాలపల్లికి ఎకరా స్మశానం వాటికకు ఎకరా డంపింగ్ యార్డ్ కు కేటాయించడం జరిగింది గతంలో ప్రజాప్రతినిధులు ఆ స్మశాన వాటికలో మట్టి తవ్వకాలు చేసి దౌర్జన్యముగా పూర్తిగా మట్టిని తవ్వేశారు కింద పూర్తిగా బండ ప్రాంతం ఏర్పడింది కావున మాకు గోడరేవుపల్లి మాలపల్లి కు తక్షణం పరిశీలించి మాకు వేరేచోట స్మశానమునకు స్థలం కేటాయించాలని గతంలో ఎన్నో మార్లు ఫిర్యాదు చేసిన స్పందన రాని కారణంగా ఇకనైనా సమస్యను పరిగణలోకి తీసుకొని దళిత సమస్యలు పరిష్కరిస్తారని అఖిలభారత మాల సంఘాల జేఏసీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గుర్రం నారాయణ తాసిల్దార్ తెలియజేశారు.. ఇంకా జాన్ల పంచాయతీ పెద్ద హరిజనవాడ, చీరప రెడ్డి గారి పల్లి దళితవాడ ఈ గ్రామాలలో ఇంతవరకు స్మశాన వాటికలు లేవు కావున తాసిల్దారు తక్షణం స్పందించి నేను పరిష్కరిస్తానని అఖిలభారత మాల సంఘాల జేఏసీ నాయకులకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎం ఎం ఐక్యవేదిక పీలేరు మండల అధ్యక్షులు చీకటిపల్లి మల్లికార్జున ఏ బి ఎమ్మెస్ జేఏసీ జిల్లా నాయకులు మధ్యలో రమేష్ పల్లం నాగరాజు జి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# ఏడాది కూటమి ప్రభుత్వ పాలనతో రాష్ట్రానికి ఒరిగింది శూన్యం

- నాలుగు దశాబ్దాలు గడిచిన పూర్తికాని హంద్రీ-నీవా
- కడప-బెంగళూరు రైల్వే లైన్ మదనపల్లి మీదుగానే ఏర్పాటు చేయాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య డిమాండ్



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా సమగ్రాభివృద్ధికి 10 వేల కోట్ల రూపాయలు నిధులు కేటాయించాలని,జిల్లాలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ,కాంగ్రెస్,బహుజన సేన నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య మాట్లాడుతూ కొత్తగా ఏర్పడ్డ అన్నమయ్య జిల్లా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని,నాలుగు సంవత్సరాల క్రితం తెగిపోయిన అన్నమయ్య ప్రాజెక్ట్,పింఛ ప్రాజెక్టు మరమ్మత్తులు కూడా చేయలేదని,నాలుగు దశాబ్దాలు పూర్తవుతున్న హంద్రీ-నీవా పనులు పూర్తికాలేదని,మదనపల్లి ప్రజల దాహార్తిని తీర్చడానికి నిర్మించిన చిప్పిలి సమర స్టోరేజ్ ట్యాంక్ కేవలం మరవ పనులు మాత్రమే పెండిగులో ఉన్నాయని,15 కోట్ల రూపాయలు కేటాయిస్తే చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ పనులు పూర్తయి మదనపల్లి ప్రజలు తాగునీరు అందుతాయన్నారు.మదనపల్లి ప్రాంతంలో టమోటాపైనే రైతాంగం పూర్తిగా ఆధారపడి ఉందని,ఈ ప్రాంతంలో టమోటా ఆధారిత పరిశ్రమలు నెలకొల్పితే రైతాంగానికి కనీసం పంటకు గిట్టుబాటు ధర అయినా దొరుకుతుందన్నారు.ప్రభుత్వం మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం నారాయణ,అపోలో,ఆదాన్నిలాంటి కంపెనీలకు అప్పగించి,పేదలకు అందాల్సిన వైద్యాన్ని కార్పొరేట్ల చేతుల్లో పెట్టి పాలకవర్గాలు తమ జేబులు నింపుకుంటున్నారన్నారు.రాష్ట్రంలో అనేక సమస్యలు నెలకొని ఉన్న నరేంద్ర మోడీని ఆనందపరచడానికి రాష్ట్ర ప్రభుత్వం 300 కోట్ల రూపాయలు యోగా పేరుతో ఖర్చు చేసిందని,రాయలసీమ జిల్లాల్లో పెండింగులో ఉన్న నీటి ప్రాజెక్టులను పూర్తి చేయలేని రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడో గోదారి నది బనకచర్ల నుండి నీరు తెస్తామని చెప్పడం ఉట్టికి ఎగరలేనమ్మ స్వర్గానికి నిచ్చెన లేచినట్టు ఉందని ఎద్దేవా చేశారు.కడప నుండి మదనపల్లి మీదుగా బెంగళూరుకు రైల్వే లైన్ నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డి సాహెబ్,ఆనంద్,బహుజన నాయకులు చందు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మదనపల్లి జిల్లా చేస్తామని,బీటీ కళాశాలను యూనివర్సిటీ చేస్తామని హామీ ఇచ్చారని ఏడాదికాలం గడుస్తున్నా ఏమాత్రం పట్టించుకోలేదన్నారు.మదనపల్లి నుండి రామసముద్రం,నిమ్మనపల్లికి డబల్ రోడ్డు వేస్తామని ప్రతి ఎన్నికల్లోన హామీ ఇస్తున్నారే కానీ రోడ్డు వెడల్పు చేసిన పాపాన పోలేదన్నారు.ఇప్పటికైనా పాలకవర్గాలు స్పందించి అన్నమయ్య జిల్లా సమగ్ర అభివృద్ధికి పదివేల కోట్ల రూపాయలు నిధులు కేటాయించాలని,ఈ జిల్లాలో నెలకొన్న సమస్యలు పరిష్కారం చేయాలని లేకపోతే దశల వారి పోరాటాలకు సన్నద్ధమవుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కృష్ణప్ప,మనోహర్ రెడ్డి,సాంబశివ,మురళి,కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ ఎస్.కే బాషా,మహమ్మద్ షరీఫ్,ఖాదర్ బాషా,ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా ఇళ్ల నిర్మాణాలు నిర్వహిస్తే కఠిన చర్యలు
## -మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాసులు



**రాజంపేట, మేజర్ న్యూస్:** రాజంపేట మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న ఇళ్లకు సంబంధించిన యజమానులు భవన నిర్మాణ అనుమతుల కొరకు రుసుములు చెల్లించి ముందస్తుగా మున్సిపాలిటీలోని పట్టణ ప్రణాళిక విభాగానికి వెంటనే దరఖాస్తులు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు తెలిపారు. అనుమతులు తీసుకోకుండా ఎవరు కూడా ఇల్లు నిర్మించరాదని తెలిపారు. అదే విధంగా ఎవరైనా మధ్యవర్తులు వచ్చి మీరు డబ్బులు ఇస్తే అనుమతులు ఇస్తానంటే అటువంటి వారి మాటలు నమ్మవద్దని తెలిపారు. అనధికారిక లేఔట్ లో నందు ఫ్లాట్లు కొనడం కానీ భవన నిర్మాణాలు చేయరాదని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ఇళ్ల నిర్మాణాలు చేప డితే అటువంటి వారిపై మున్సిపల్ చట్టం 1965 ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. అనధికారముగా లే ఔట్లువేసి వాటిలోని ప్లాట్లను అమ్మకాలు చేయుచున్న స్థల యజమానులు, డెవలపర్లపై చట్టపర్యమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. కావున మున్సిపాలిటీలోని ప్రజలందరూ రాజంపేట పురపాలక అభివృద్ధి కొరకు సహకరించాలని కోరారు.

# అంతర జిల్లాల ట్రాన్స్ ఫార్మర్ దొంగలు అరెస్ట్

- రూ.11.42 లక్షల విలువగల రాగివైరు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన డిఎస్పీ మహేంద్ర

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను ధ్వంసం చేసి,అందులోని రాగి వైరును అపహరించే ఇద్దరు అంతర్ జిల్లా దొంగలను సోమవారం బి.కొత్తకోట పోలీసులు అరెస్ట్ చేశారు.వారి వద్ద నుంచి రూ.11,42,600 విలువగల రాగి వైరును స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు సోమవారం మదనపల్లె డిఎస్పీ కార్యాలయం నందు నిందితులను అరెస్ట్ చూపారు.అరెస్ట్‌కు సంబంధించి డిఎస్పీ మహేంద్ర, బి.కొత్తకోట సీఐ జీవన్ గంగానాథ్ బాబులు విలేకర్లకు వివరాలను వెల్లడించారు.వారి మాటల్లోనే బి.కొత్తకోట మండలం, బీరంగి గ్రామం,తంబళ్ళపల్లి వద్ద వాహనాలు తనిఖీ చేయుచుండగా సత్యసాయి జిల్లా ఓడీసి మండలం,అల్లాపల్లి పంచాయతి,బురుజుపల్లికి చెందిన కోటిరెడ్డి రామకృష్ణరెడ్డి (48)ఓ చేతిలో సంచితో వెళుతూ పోలీసులను చూసి పారిపోయేందుకు యత్నించాడు. దీంతో సీఐ,క్రైమ్ సీఐ చంద్రశేఖర్,సిబ్బంది పట్టుకుని సంచిని తనిఖీ చేయగా అందులో ఉన్న కాపర్ వైరు బయటపడింది.విచారించగా తాను,మా పక్క గ్రామం పగడావారిపల్లికి చెందిన వెంకటేష్ ఇద్దరం కలిసి బి.కోత్తకోట మండలంలో 14 చోట్ల,మదనపల్లె వద్ద 1 చోట,పిటియం మండలంలో 1 చోట,మొలకలచెరువు మండలంలో 07 చోట్ల,గాలివీడు మండలంలో 1 చోట,కురబలకోట మండలంలో 1 చోట,సత్యసాయి జిల్లా,తలపల మండలంలో 3 చోట్ల,తనకల్లు మండలంలో 1 చోట,గాలివీడు మండలంలో 02 చోట్ల,పుల్లంపేట మండలంలో 2 చోట్ల,నందలూరు మండలంలో 1 చోట,పీలేరు మండలంలో 2 చోట్ల,నల్లచెరువు మండలంలో 1 చోట,గాండ్లపెంట మండలంలో 2 చోట్ల 40 ట్రాన్స్ ఫార్మర్లను పగులగొట్టి అందులో ఉన్న కాపర్ వైర్ ని దొంగతనం చేసినట్లు నేరం అంగీకరించారని తెలిపారు.సదరు వైరును బి.కొత్తకోట మండలం,బీరంగి గ్రామం,రంగసముద్రం ఏరు వద్ద గల చెట్ల పొదలలో దాచిపెట్టినట్లు తెలిపారన్నారు.వీరిపై 11 పోలీస్ స్టేషన్ల పరిధిలో 28 కేసులు నమోదు కాగా 40 ట్రాన్స్ ఫార్మర్ల నుండి దొంగతనం చేసినట్లు తెలిపారు.వారి వద్ద నుంచి రూ.11,42,600 విలువ గల 626 కిలోల కాపర్ కోటింగ్ కలిగిన వైల్డింగ్ వైరును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.నిందితులను అరెస్టు చేసి రిమాండుకు తరలించారు.కేసు ఛేదనలో ప్రతిభ కనపరిచిన క్రైమ్ సిబ్బంది పి.నరసింహులు,శంకర,రాఘవ రెడ్డి,శివ,శంకర,దొరబాబు, చలపతి,సుబ్బయ్య లను డీఎస్పీ అభినందించారు.



# వెలుగు ప్రత్యేక పాఠశాల విద్యార్థులకు అరుదైన గౌరవం

– గిన్నిస్ వరల్డ్,ఆసియా బుక్ అఫ్ రికార్డ్స్ నందు చోటు – సంస్థ సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి హర్షం



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు సంస్థలో ఈ సంవత్సరం 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవం,కన్హా శాంతి నిలయంలో యోగ విన్యాసాల నృత్య ప్రదర్శనందజేసి గిన్నిస్ వరల్డ్ రికార్డు,ఆసియా బుక్ అఫ్ రికార్డ్స్ నందు స్థానం పొందినవెలుగు ప్రత్యేక పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు సర్టిఫికెట్స్ మరియు మొమెంటోలను అందజేసే కార్యక్రమాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వెలుగు సంస్థ సెక్రటరీ ఉదయ్ మోహన్ రెడ్డి,ప్రిన్సిపాల్ లీనా కుమారి,యోగ మాస్టర్ డాక్టర్ అనిత లక్ష్మి హాజరవ్వగా విద్యార్థిని విద్యార్థులు కరతాళ ధ్వనులతో స్వాగతం పలికారు. ముందుగా వార్డెన్ స్వీటీ అతిథులకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా వార్డెన్ స్వీటీ మాట్లాడుతూ భారత ప్రభు త్వం,మినిస్ట్రీ అఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్మెంట్, డిఈపిడబ్ల్యూడి ,ఎన్ఐఈపీఐడి సహకారంతో కన్హా శాంతి వనం, సికింద్రాబాద్ నందు 5 వేల మంది దివ్యాంగులు,అతిరథ మహారథుల నడుమ వెలుగు ప్రత్యేక పాఠశాల విద్యార్థిని,విద్యార్థులు యోగ నృత్య ప్రదర్శనతో అందరినీ మంత్ర ముగ్ధులను చేశారు. ఈ సందర్భంగా యోగ మాస్టర్ అనితను ప్రశంసలతో ముంచెత్తారు. తరువాత వెలుగు సెక్రటరీ ఎం. ఉదయ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేకమైన వెలుగు చిన్నారులకు ఎంతో చక్కగా భక్తిశ్రద్ధలతో యోగను తమ దినచర్యలో భాగం చేసిన డాక్టర్ అనితకు కృతజ్ఞతలు తెలిపారు. మున్ముందు గొప్ప గొప్ప ప్రదర్శనలు ఇవ్వాలని ఆకాంక్షిం చారు. అనంతరం ప్రినిసిపాల్ లీనాకుమారి మాట్లాడుతూ డాక్టర్ అనిత కొద్ది సమయంలోనే మన చిన్నారులకు యోగను నేర్పించి బధిరులైనప్పటికీ వారిని అర్థం చేసుకుని వారికీ తగ్గ విన్యాసాలను అంకెలతో నేర్పించడం ఎంతో చెప్పుకోదగ్గ వినూత్న సాహసమని కొనియాడారు. చివరగాయోగ విన్యాసాలు చేసిన విద్యార్థిని, విద్యార్థులు చరణ్, అక్షయ, మధులత,హాజీరా, సుమియా,అఖిల్ కు సర్టిఫికెట్స్ మొమెం టోలను అందజేశారు. చిన్నారులు వీరికి తమ కరతాళ ధ్వనులతో శు భాకాంక్షలుతెలిపారు. వీరినిసికింద్రాబాదుకుతీసుకెళ్లి క్షేమంగా తీసు కొచ్చినకన్వీనర్ భాగ్యలక్ష్మి,ఈసీ మెంబర్ సుజాత,టీచర్ వసుంధరమ్మ, వార్డెన్ స్వీటీ,యోగ మాస్టర్ అనితకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు సెక్రటరీ ఎం. ఉదయ్ మోహన్ రెడ్డి,కన్వీనర్ భాగ్యలక్ష్మి,ఈసీ మెంబెర్ సుజాత,ప్రిన్సిపాల్ లీనా కుమారి,డాక్టర్ అనిత,వార్డెన్ స్వీటీ,దివ్యాంగులు,వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

# పార్వతీపురం ఎస్ పిబివిడి సభ హై స్కూల్‌లో ఎమ్మెల్సీ

**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** సిద్ధవటం మండలం మాధవరం 1 గ్రామపంచాయతీ పార్వతీపురం ఎస్ పిబివిడి సభ హై స్కూల్‌ను సందర్శించిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి స్కూల్ కరస్పాండెంట్ మధు స్వాగతం పలికి సాల్వతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు సోమవారం మధ్యాహ్నం ఎస్ పిబివిడి పాఠశాలను సందర్శించి నారు అనంతరం ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల గదులను, విద్యార్థినీ విద్యార్థులను పలకరించి అందరికీ తల్లికి వందనం వచ్చిందా అని అడిగి తెలుసుకొని, ప్రభుత్వ పాఠశాలలో అమలవుతున్న కొత్త విద్యా విధానాలను పథకాలను ఉపయోగించు కొని చక్కగా విద్యను అభ్యశించి అందరూ ప్రయోజకులు కావాలని తెలిపారు, పిల్లల ఉత్సహన్ని, సామర్థ్యలను క్రమ శిక్షణను అభినందించారు, ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాం డంట్ ఎం.డీ. మధు, అధ్యక్షులు ఎం.డి. ప్రసాద్ సీనియర్ టిడిపి నాయకులు ఎం.డి. మల్లికార్జున, గ్రామటి. డి.పి. ప్రముఖులు,చీరాల సుబ్బారాయుడు, రెంటల రవి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు





# జీవనోపాదుల పెట్టుబడికి ప్రత్యేక రుణాలు మంజూరు

వెలుగు ఏపీయం ఖాదర్ వల్లి



**వీరబల్లి, మేజర్‌న్యూస్ :** జీవనోపాదుల పెట్టుబడికి ప్రత్యేక రుణాలు మంజూరు చేస్తున్నట్లు వెలుగు ఏపీయం ఖాదర్ వలి అన్నారు. సోమవారం నాడు వెలుగు కార్యాలయం లో జరిగిన మండల మహిళా సమాఖ్య కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్యాంక్, విఓ, ఉన్నతి సంస్థల ద్వారా తక్కువ వడ్డీతో పెట్టుబడులకు రుణాలు ఇప్పించడం జరుగుతుం దన్నారు. సంఘాలు క్రమం తప్పని సమావేశా లు నిర్వహించడం సమావేశాల్లో పొదుపులు, అప్పులు, పుస్తక నిర్వహణ, లావాదేవీల్లో అందరి భాగస్వామ్యం ఉండాలన్నారు. ఇక అన్నిరకాల రుణాలు సభ్యుల బయోమెట్రిక్ విధానం ద్వారా మాత్రమే మంజూరు చేయడం జరుగుతుందన్నారు. పెరటికోళ్ల పెంపకం, మునగ వ్యవసాయం వల్ల అదనపు ఆధాయం, పౌష్టిక ఆహార అలవాట్ల ద్రుష్టి పెట్టాలాన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు సుధాకర్, గంగాధర్, మండల సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మీదేవి, కార్యదర్శి గులాబ్ జాన్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# టి.బి. ముక్త్ భారత్ అభియాన్ విజయంతం చేద్దాం

– డాక్టర్ కావ్య గంధ



**కలికిరి మేజర్ న్యూస్:** టి. బి. ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమమును విజయవంతం చేద్దామని మేడి కుర్తి పి. హెచ్. సి.వైద్యులు డాక్టర్ కావ్య గంధ అన్నారు. టి. బి. ముక్త్ భారత్ అభియాన్ 100 రోజుల కార్యక్రమం లో భాగంగా చెరువు ముందర పల్లి గ్రామం లోనిర్వహిస్తున్న104సేవలలో డి.ఎమ్. హెచ్.ఓ వారి ఆదేశాల మేరకు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ మరియు టి. బి. పర్యవేక్షకులు నాగిరెడ్డి టి. బి. వ్యాధి పై ప్రజలకు అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం లో భాగంగా ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి పొగత్రాగు వారిని, మద్యం సేవించు వారిని, గతం లో టి. బి. జబ్బు వచ్చి బాగైన వారిని, హెచ్. ఐ. వి. పాజిటివ్ వారిని, బి. ఎమ్. ఐ 18 కంటే తక్కువ ఉన్న వారిని, గర్భవతులను, షుగర్ ఉన్న వారిని గుర్తించి వారికి గళ్ళ పరీక్షలు నిర్వహించి, వారికి పాజిటివ్ వచ్చినయెడల ఆరు నెలల చికిత్స ఉచితంగా ప్రారంభించడం జరుగుతుం దన్నారు. చికిత్ససమయంలోరోగి ఖాతాలో రూ. 1000/–జమ చేయడం జరుగుతుందన్నారు. మంచి పౌష్టికాహారం తీసుకోవడం కోసం ఈ పైకం వారికి ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరంనినాదాలుచేస్తూ,ప్లాకార్డ్స్ ప్రదర్శన చేస్తూ ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలోడిప్యూటీహెల్త్ఎడ్యుకేషన్ ఆఫీసర్‌మహమ్మద్‌రఫీ,ఎస్.టి.ఎస్. నాగిరెడ్డి, సి.హెచ్.ఓ.నాగరాణి, ఏ.ఎన్.ఎమ్. నఫీసా, 104 సిబ్బంది ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

# పదోన్నతి కల్పించి బదిలీ చేయండి.. గ్రామ సర్వేయర్ల్లల డిమాండ్

**పీలేరు మేజర్‌న్యూస్ :** రాష్ట్ర గ్రామ సర్వేయర్ల పిలుపుమేరకు సోమవారం పీలేరు మండలంలోని గ్రామ సర్వేయర్లు ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ప్రభుత్వం గ్రామ సర్వేయర్ల సమస్యలను పట్టించుకోలేదని, జీవో ఎంఎస్ నెంబర్ ఒకటి ప్రకారం హేతుబద్ధీకరణ చేయాలి. జీవో 161 పే స్కేల్ ప్రకారం మార్పులు చేయాలి. సర్వేయర్ల గ్రేడ్ ను బట్టి పే స్కేల్ అమలు చేయాలి. పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలి. గ్రామ విస్తీర్ణం మేరకు హేతుబద్ధీకరణ చేయాలి. గ్రామ సర్వేయర్లు అయిన మమ్మల్ని ఆయా మండలాలలోని మా సొంత మండలాలలోనే పనిచేసేవిధంగా చేయాలి. అటవీ భూములు సర్వే కి వెళ్ళినప్పుడు రిస్క్ అలవెన్స్ ఇవ్వాలి. సర్వేయర్లను టెక్నికల్ డిపార్ట్మెంట్‌గా చేసి పేస్కేల్ ఇవ్వాలి. సర్వేయర్ లకు పని భారం తగ్గించాలి. జీవో నెంబర్ ఐదును సవరించాలి. ఈనెల 25వ తేదీ నుండి నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరవుతామని సర్వేయర్ లు తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలోగ్రామసర్వేయర్‌లుమనోజ్,అమర,ఉమాపతి,బాల,జశ్విన్, దేవి,చంద్ర, ప్రేమ్,శిరీష, ప్రబంధ, వినోద్, కిరణ్, సుకుమార్, మహేష్, అన్నపూర్ణ పాల్గొన్నారు.



# టిడిపి ఆదేశాలకు కట్టుబడి పని చేద్దాం



## నియోజకవర్గం పరిశీలకుడు సోమశేఖర్

**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్** : తంబళ్లపల్లె మండల పార్టీ అధ్యక్ష పదవికి సమర్థవంతమైన నాయకుడి ఎంపిక అధిష్టానం చేపడుతుందని తంబళ్లపల్లె నియోజకవర్గ పరిశీలకుడు సోమశేఖర్ తెలిపారు.సోమవారంఎంపీడీవోకార్యాలయంలోటిడిపి మండల నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం మొత్తం టిడిపి గాలి వీచినా తంబళ్లపల్లెలో జయ చంద్రారెడ్డి ఓడిపోవడం విచారకరమన్నారు. ఎన్నికలలో అవినీతి వైకాపా దౌర్జన్యం, అరాచకం, డబ్బు, మద్యం, ప్రలోభాలతో పాటు కొందరు టిడిపి శ్రేణుల కలిసి రాక ఓటమి చవిచూడాల్సి వచ్చిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలే శిరోధార్యంగా పనిచేస్తే ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుం దన్నారు. తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణకు మారుపేరని ప్రతి టిడిపి కుటుంబ సభ్యుడు పార్టీ ఆదేశాలకు కట్టుబడి పని చేయాలని సూచించారు.ఇప్పటికైనా తెలుగుదేశం పార్టీ శ్రేణులు గ్రూపు రాజ కీయాలు పక్కన పెట్టి పార్టీ అధిష్టానం నిర్ణయాన్ని ఆమోదించా లన్నారు. పదవులు రాలేదని ఎవరు బాధపడరాదని ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని ప్రతి ఒక్కరూ సమన్వయం పాటించాలని సూచించారు. కష్టకాలంలో పార్టీ కోసం పనిచేసి, కేసులు ఎదుర్కొన్న వారి కేసులు ఎత్తివేయడానికి కృషి చేస్తామన్నారు.మండల పరిశీలకుడు రెడ్డప్ప మాట్లాడుతూ తంబళ్లపల్లె మండలంలో క్షేత్రస్థాయిలో పార్టీ బలంగా ఉందని అయితే కొంత అసంతృప్తి కారణంగా గత ఎన్నికల్లో ఓడిపోవడం జరిగిందని భవిష్యత్తులో పార్టీ ఆదేశాలకు కట్టుబడి పని చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా చాటి తంబళ్లపల్లె ను టిడిపి కంచుకోటగా మార్చడానికి సహకరించాల న్నారు. తొలుత నియోజకవర్గ పరిశీలకుడు సోమశేఖర్, మండల పరిశీలకుడు రెడ్డప్పల బృందాన్ని మండల టిడిపి నాయకులు ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని టిడిపి నాయకులు, క్లస్టర్ ఇన్చార్జులు, కె ఎస్ ఎస్ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ సంకల్ప సభ విజయవంతం





**వీరబల్లి, మేజర్ న్యూస్ :** మట్లి గ్రామంలో బిజిపి నాయకులు వికసిత్ భారత్ సంకల్ప సభ మండల బిజెపి అధ్యక్షుడు అనంతరాజు ఆద్వర్యంలో విజయవంతం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అథిదిగారాజంపేటఅసెంబ్లీకన్వీనర్‌రామ జగదీష్ స్వామి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ. భారత దేశంలో బిజెపి నరేంద్ర మోడీ ఆద్వర్యంలో ఈ పదకొండు సంవత్సరాలలో ఎంతో అభివృద్ధి వైపు వెల్తుంది అలాగే సేవ సుపరిపాలన, మరియు పేదల సంక్షేమ వైపు చారిత్రక పురోగతిని సాధించింది. అందరితో కలసి అందరి అభివృద్ధి అందరి క్రుషి అందరి విస్వాసం అనే మాట తో మన ప్రధానమంత్రి ప్రతి పౌరుడు ని ఉత్తేజ పరుస్తు భారత దేశాన్ని ముందుకు నడుపుతున్నారు. అలాగే ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన ద్వారా లబ్ధి. బేటి భచావో భేటి పడావో వంటి చర్యలతో లింగ విపక్షలు లేకుండా చూఢడం.అగ్నిపథ్ యోజన ద్వారా యువతకు సైన్యంలో సేవ చేయడానికి కొత్త అవకాసాన్ని అందిస్తుంది. జాతీయ విధ్యా విధానం ద్వారా భారతదేసాన్ని సూపర్ పవర్‌గా మార్చే కలను సాకారం చేసింది. అందరికీ అందు బాటు లోకి ఆరోగ్య సంరక్షణ మరియు ఉచిత వైద్యం. లాంటివి అన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు ఇచ్చినది అని తెలిపారు.ఎంపిటిసి శ్రీనివాసులు మాట్లాడుతూ గత పదకొండు సంవత్సరాలు తా మన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ , డిల్లి నుండి గ్రామ స్తాయి వరకు దేశ వ్యాప్తంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేస పెట్టారు అని తెలియజేయడం జరిగింది అని తెలిపారు.అనంతరం భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, శ్రీ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి స్థానిక నాయకులతో కలిసి పుష్పాంజలి ఘటించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సురేంద్రరెడ్డి, మట్లి ఎంపిటిసి రాపూరు శ్రీనివాసులు మాజి అధ్యక్షులు నరేంద్ర పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల సత్వర పరిష్కారానికే ప్రజాదర్బార్

## - ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా స్పష్టం





**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ప్రజాసమస్యల సత్వర పరిష్కారానికే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పేర్కొన్నారు.సోమవారం తన నివాసం వద్ద ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ నందు ప్రజల నుండి వినతులు స్వీకరించి వాటిని సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందులో మదనపల్లి గ్రామీణ మండలం,బసినికొండ పంచాయితీ, మొరవపల్లి గ్రామంలో 25 కుటుంబాల వారు నిరసిస్తున్నారు.ఉప్పు అమ్ముకుంటూజీవనంసాగిస్తున్నమొరవపల్లిగ్రామస్తులు వందమందికిపైగా ఇప్పటి వరకు ఆధార్ కార్డు చేయించుకోలేదని నేడు నిర్వహించిన ప్రజాదర్బార్ మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు వినతి పత్రంసమర్పించారు. ఆధార్ కార్డులు భారతదేశ వ్యాప్తంగా మంజూరై 15 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ ఆధార్ కార్డులు చేయించుకోకపోవడం బాధాకరమన్నారు. సంబంధిత అధికా రులకు ఫోన్ చేసి తక్షణం మొరవపల్లి గ్రామంలో క్యాంపు నిర్వహించి ప్రతి ఒక్కరికి ఆధార్‌కార్డులుఇప్పించేలాచర్యలుతీసుకోవాలనిసూచించారు.ఈ కార్యక్రమంలోతెలుగుదేశంనాయకులుటౌన్‌బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్,సీనియర్‌టిడిపినాయకులుపచ్చిపాలరామకృష్ణ ఆచారి, సీతక యుగంధర్,ప్రసాద్,గుట్టరమణ,మొరవ పల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

# గొప్ప దేశభక్తుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ

## ఘనంగా బలిదాన్ దివస్ - పోతుగుంట రమేష్ నాయుడు



**రాజంపేట,మేజర్‌న్యూస్ :** రాజంపేటలోని కొత్త బోయినపల్లి గ్రామంలో జన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గొప్ప దేశభక్తుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమం కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పీ పాపయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూఏక్ దేశ్ మే దో నిశాన్, దో విధాన్, దో ప్రధాన్ నహి ఛలేంగే, నహి చలేంగే అంటూ జాతి సమగ్రత కోసం బలిదానమైన జనసంఘ్ వ్యవస్థాపకులు డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా వారికి ఘన నివాళులు అని అన్నారు. వారి వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ పట్టణ ప్రధాన కార్యదర్శి పెనుగొండ రమణ బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈ పాపయ్య స్థానిక నాయకులు భోగారాజ సర్పంచ్ పురుషోత్తం భీమ్ శెట్టి వెంకటయ్య గోపాల్ అహోబిలం నూకల శ్రీనివాసులు గంగరాజు భీమ్శెట్టి ఆంజనేయులు బోడుచర్ల వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు వేరుశనగ విత్తన కాయలు పంపిణీ



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండల పరిధిలోని పాత ములకలచెరువు, సోంపల్లి 1,2, గూడుపల్లి, కదిరినాధునికోట, వేపూరికోట బురకాయల కోట గ్రామపంచాయతీలోని రైతు భరోసా కేంద్రాలలో సోమవారం రైతులకు ప్రభుత్వం రాయితీ పై అందించిన వేరుసెనగ విత్తన కాయలు తంబళ్లపల్లి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి సూచనల మేరకు మండల వ్యవసాయ అధికారి స్రవంతి టిడిపి నాయకులు 2968 బ్యాగులు రైతులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి స్రవంతి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం రైతుల కష్టాలను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుచూపుతో సీజన్ ప్రారంభంలో రైతులకు రాయితీ వేరుశనగ విత్తన కాయలను పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. రైతులు వీటిని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా లాభపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలోవ్యవసాయ శాఖ సిబ్బంది ఆంజనేయులు, లక్ష్మీ, సోమశేఖర్ రెడ్డి, మరియు టిడిపి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే మా ధ్యేయం..

## తహశీల్దార్ శ్రీనివాసులు



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట కొటాల పంచాయతీకి చెందిన సుధాకర్, రమేష్ ఆధ్వర్యంలో గత నెల రోజులు క్రితం రైతులు తమ పనులు జరగలేదని ఆందోళన చేశారు. అయితే నేడు పరిస్థితి మారింది. నూతన తాసిల్దార్ శ్రీనివాసులు తాసిల్దార్ కార్యాలయాన్ని ప్రక్షాళన చేసి రైతుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మండల రెవెన్యూ అధికారులు, వీఆర్వోలు, వీఆర్ఏలు పనిచేసేలా చర్యలు చేపట్టారు. రైతుల సమస్యలపై వీఆర్వోలు క్షేత్రస్థాయిలో పర్యటించి అక్కడికక్కడే పరిష్కారానికి కృషి చేయాలని రైతులను కార్యాలయం చుట్టూ తిప్పరాదని ప్రతి అధికారి అంకితభావంతో పనిచేయాలని సూచించడంతో రెవెన్యూ యంత్రాంగంఆయనఆదేశాలకుఅను గుణంగా పనిచేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈవిషయమైసోమవారం కొటాల రైతులు సుధాకర్, రమేష్ లు తాసిల్దార్ ను ఘనంగా సత్కరించడం హర్షనీయం.

# వైఎస్ఆర్సిపికి నాయకులు,కార్యకర్తలే ప్రధాన బలం

– మదనపల్లె వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ స్పష్టం



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** వైఎస్సార్సీపీకి ద్వితీయశ్రేణి నాయకులు,కార్యకర్తలే ప్రధాన బలమని మదనపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు.సోమవారం మండలం వలసపల్లికి చెందిన చిన్నప్పరెడ్డి ఆత్మీయ ఆహ్వానం మేరకు అయన కుమారుడు జగదీష్ రెడ్డి వివాహ నిశ్చితార్థ వేడుకలకు నిస్సార్ అహమ్మద్ హాజరయ్యారు. అదేవిధంగా తంబళ్లపల్లె నియోజకవర్గం ములకలచెరువు లో టిటిడి కల్యాణ మండపంలో జగదీష్ రెడ్డి,శివకుమారి వివాహ నిశ్చితార్థ వేడుకలు జరిగాయి.ఈ వేడుకలలో పాల్గొన్న నిస్సార్ అహమ్మద్ పాల్గొని కాబోయే వధూ వరులను ఆశీర్వదించారు.నిస్సార్ అహమ్మదుతోపాటు నాగరాజ రెడ్డి,దండాల రవిచంద్రారెడ్డి,సురేంద్ర రెడ్డి, నరసింహారెడ్డి, మహేష్,రామిరెడ్డి, వెంకట్ర మణ రెడ్డి, మహేష్ గ్రానైట్,జబివుల్లా,శంకరంద్ స్వామి,ఖిజార్ ఖాన్, యాసిన్,అబ్దుల్లా తదితరులు హాజరైనారు. అనంతరం మదనపల్లె పిపిఆర్ కల్యాణ మండపంలో ఖాజా మొహిద్దీన్, ముస్కిన్ తాజ్ వివాహ వేడుకలలో హజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇస్మా యిల్, లియాకత్ అలీ,యూనస్, సయ్యద్‌సాబ్, మజర్, కొత్తపల్లె మహేష్ బాబు,నజీర్ సాబ్ బెంగుళూరు, హబీబ్, నవాజ్ అలీ ఖాన్,నాసిర్,యాసిన్,జబివుల్లా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నిస్సార్ అహమ్మదుకు ఘన స్వాగతం పలికారు. కార్యకర్తలు,నాయకులను పేరుపేరునా పలకరించారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటిశుక్లం శస్త్రచికిత్సలు

– జోనల్ చైర్ పర్సన్ డాక్టర్ అప్పినపల్లె భాస్కరాచారి వెల్లడి




**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లి ఆధ్వర్యంలో 17 ఉచిత కంటిశుక్లం శస్త్ర చికిత్సలు నిర్వహించడం జరిగిందని లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ నివేదిత మరియు లయన్స్ క్లబ్ జడ్.సి డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి తెలిపారు. సోమవారం విజయవంతంగా కంటి శుక్లం ఆపరేషన్లు పూర్తి చేసుకున్న వారికి మందులు అందజేసిన అనంతరం సలహాలు అందించి వారిని వారి ఇంళ్లకు పంపడం జరిగింద న్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక లయన్స్ ఐ ఆసుపత్రిలో కంటిలో శుక్లం వున్న 17 మందిని గుర్తించి వారికి ఉచిత కంటిశుక్లం శస్త్ర చికిత్సలను నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు. అంధత్వాన్ని రూపు మాపే ఈ కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ నిరంతర యజ్ఞంలా ముందుకు తీసుకెళ్తోందని చెప్పారు.గ్రామీణ పట్టణ ప్రాంతాల్లోని పలువురు కంటిలో శుక్లం రావడం వల్ల అందత్వంతో ఇబ్బంది పడుతున్నకుటుంబాలనందుకంటి వెలుగులు అందించే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పిఆర్ఓ గౌతమ్ రెడ్డి,సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# వృద్ధుడు నారప్ప సేవాగుణం ఆదర్శనీయం

– పొదుపు చేసిన పెన్షన్ సొమ్ముతో చిన్నారులు,వృద్ధులకు అన్నవితరణ





**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఆనంద వృద్ధాశ్రమంలోని వృద్ధులైనటువంటి నారప్ప వృద్ధుడు గత ఎనిమిది నెలలుగా ఆనంద వృద్ధాశ్రమంలో తలదాచుకుంటున్నారు.ఆయనకు ముగ్గురు పిల్లలు అందరికీ పెళ్లిళ్లు చేసి ఆస్తిని సమభాగంగా పంచిపెట్టి తండ్రిగా బాధ్యతలు నిర్వహించాడు.కానీ వృద్ధాప్యం వచ్చిన తర్వాత పిల్లలకు తండ్రి బరువెక్కాడు.ఆయనను సరిగ్గా పట్టించుకోకపోవడం వల్ల ఆనంద వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్నాడు.ఆయనకు వచ్చిన పెన్షన్ ఆయన ఖర్చులకుపోను ప్రతినెలా కొంత దాచిపెట్టి నేడు మధ్యాహ్నం వారి తల్లిదండ్రులు అయినటువంటి నరసప్ప,లక్ష్మమ్మల జ్ఞాపకార్థం పిల్లలకు మరియు వృద్ధులకు మాంసాహార అన్నదాన వితరణ చేశారు.సొంత లాభం కొంత మానుకొని తోటి వాడికి తోడ్పడవోయ్ అన్న సూక్తితో నారప్ప మా అందరికీ ఎంతో ఆదర్శమని సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ.కవితా రాణి కొనియాడారు.

## హామీలను విస్మరించిన కూటమి ప్రభుత్వం

– కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ విమర్శలు

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మిత్రపక్షం సిపిఐ ఆధ్వర్యంలో మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద చేపట్టిన నిరసనకు ఎస్.రెడ్డి సాహెబ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీతో పొత్తులో ఉన్న టీడీపీకి ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ పరం చేసే దుర్బుద్ధి ఆలవడిందన్నారు.అందుకే ధర్మాసుపత్రిని పీపీపీ విధానంలోకి తెచ్చి ప్రైవేటు అజమాయిషీని పేదల ఆరోగ్యంపై రుద్దడానికి ఏర్పాట్లు చేస్తున్నారన్నారు.మదనపల్లె జిల్లా ఊసే ఎత్తలేదని, బి.టి.కళాశాలను విశ్వా విద్యాలయం చేయు హామీని గాలికి వది లేశారని, మెడికల్ కాలేజీని వచ్చే సంవత్సరంలోనైనా పేద విద్యార్థులకు అందుబాటులోకి వస్తుందా అనేది ప్రభుత్వమే చెప్పాలన్నారు.చిప్పిలి సమ్మర్ స్టోరేజ్,పట్టణంలో ట్రాఫిక్ సమస్య,ఇందిరమ్మ కాలనీలలో రోడ్లు కాలువలు,ప్రభుత్వం ఇప్పటికైనా ప్రజల కోసం పని ప్రారంభించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మీనాకుమారి,రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షులు ఎస్.కే.బాషా, మహమ్మద్ షరీఫ్,మైనారిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఖాదర్ బాషా,ఈశ్వరమ్మ,రవీంద్ర,శరత్ కుమార్ రెడ్డి,మహమ్మద్ అలీ, మహబూబ్ పీర్,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



# వీఆర్ఏ సమస్యలు పరిష్కరించాలి

రాజంపేట సబ్ కలెక్టర్ ఆఫీసు వద్ద 25న ధర్నా సిఐటియు పిలుపు



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు వీఆర్ఏల మండల కమిటీ సమావేశం, కుమార్ అధ్యక్షతన, సోమవారం, జరిగినది. ఈ సమావేశానికి సిఐటియుజిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 12 నెలలు గడిచిన వీఆర్ఏల సమస్య ఏ ఒక్కటి పరిష్కారం చేయలేదన్నారు. గ్రామ రెవెన్యూ సహాయలకు 8 సంవత్సరాలుగా జీతాలు పెరగలేదు అన్నారు. రాష్ట్రంలో మంత్రులు ముఖ్యమంత్రులు మారుతున్నారు కానీ, వీఆర్ఏల సమస్యలు తీర్చడం లేదన్నారు . ప్రక్కన,ఉన్నతెలంగాణరాష్ట్రంలోవీఆర్ఏలకుపేస్కేలు ఇచ్చి ప్రభుత్వం ఆదుకుంటుం దన్నారు.ఇక్కడ మన రాష్ట్రంలో కూడా వీఆర్ఏలకు పేస్కేల్ అమలు చేయాలని మంత్రులు అధికారులు చుట్టూ ప్రదక్షణాలు చేస్తున్న కనికరించడం లేదన్నారు. మార్చి నెలలో జరిగిన రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ప్రస్తావించిన గ్రామ సేవకులు, వీఆర్ఏల గురించి ప్రభుత్వ పట్టించుకోలేదన్నారు. చదువుకున్న వీఆర్ఏలు ఎప్పటికైనా వీఆర్వో ప్రమోషన్ వస్తుందని ఆశగా ఎదురు చూస్తున్నారని, ప్రభుత్వం మాత్రం ప్రమోషన్లు ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. నామినీలుగా పని చేస్తున్న వారిని వీఆర్ఏలుగా గుర్తించాలన్నారు.ప్రమోషన్ల కోసం ఎదురు చూస్తున్న వీఆర్ఏలకు వయోభారం పెరుగుతుంది. దళిత ,గిరిజన మైనార్టీ బడుగు బలహీన వర్గాలకు వీఆర్ఏల కుటుంబాలను ఆకలి బాధల నుండి ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పెరిగిన ధరలకు అనుకూలంగా వీఆర్ఏలకు పేస్కేలు అమలు చేయాలని, కనీస వేతనం 26,000, ఇవ్వాలని డిమాండ్ చేశారు. అటెండర్ ,నైట్ వాచ్మెన్, డ్రైవర్లు, ప్రమోషన్ల శాతాన్ని 70 శాతం కు పెంచాలని, అక్రమ డ్యూటీలను రద్దుచేసి, అర్హులైన వీఆర్ఏలకు అటెండర్ నైట్ వాచ్మెన్‌గాప్రమోషన్లుఇవ్వాలనిడిమాండ్ చేశారు. వీఆర్ఏల సమస్యల పరిష్కారంకొరకు ఈనెల 25వ తేదీన రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు, రాజంపేట సబ్ కలెక్టర్ ఆఫీస్ వద్ద, జరిగే ధర్నాలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వీఆర్ఏ, మండల కార్యదర్శి కలిశెట్టి.లక్ష్మీకర్, అధ్యక్షురాలు, రేవతి, బత్తిన. సుబ్రమణ్యం,బి.నాగరాజు,ఈ.బలరాం,సురేంద్ర, నగిరిపాటి, రాజా, రామాంజనమ్మ,సుబ్బరాయుడు,ఎస్ఎంకాసిం.పాల్గొన్నారు.

# ఏడాది కూటమి ప్రభుత్వ పాలనతో రాష్టానికి ఒరిగింది శూన్యం

– నాలుగు దశాబ్దాలు గడిచిన పూర్తికాని హంద్రీ-నీవా – కడప-బెంగళూరు రైల్వే లైన్ మదనపల్లి మీదుగానే ఏర్పాటు చేయాలి – సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య డిమాండ్




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా సమగ్రాభివృద్ధికి 10 వేల కోట్ల రూపాయలు నిధులు కేటాయించాలని,జిల్లాలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ,కాంగ్రెస్, బహుజన సేన నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య మాట్లాడుతూ కొత్తగా ఏర్పడ్డ అన్నమయ్య జిల్లా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని,నాలుగు సంవత్సరాల క్రితం తెగిపోయిన అన్నమయ్య ప్రాజెక్ట్,పింఛ ప్రాజెక్టు మరమ్మత్తులు కూడా చేయలేదని,నాలుగు దశాబ్దాలు పూర్తవుతున్న హంద్రీ-నీవా పనులు పూర్తికాలేదని, మదనపల్లి ప్రజల దాహార్తిని తీర్చడానికి నిర్మించిన చిప్పిలి సమర స్టోరేజ్ ట్యాంక్ కేవలం మరవ పనులు మాత్రమే పెండిగులో ఉన్నాయని,15 కోట్ల రూపాయలు కేటాయిస్తే చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ పనులు పూర్తయి మదనపల్లి ప్రజలు తాగునీరు అందుతాయన్నారు.మదనపల్లి ప్రాంతంలో టమోటాపైనే రైతాంగం పూర్తిగా ఆధారపడి ఉందని,ఈ ప్రాంతంలో టమోటా ఆధారిత పరిశ్రమలు నెలకొల్పితే రైతాంగానికి కనీసం పంటకు గిట్టుబాటు ధర అయినా దొరుకుతుందన్నారు.ప్రభుత్వం మెడికల్ కాలేజీలను కూటమి ప్రభుత్వం నారాయణ,అపోలో, ఆదాన్నిలాంటి కంపెనీలకు అప్పగించి,పేదలకు అందాల్సిన వైద్యాన్ని కార్పొరేట్ల చేతుల్లో పెట్టి పాలకవర్గాలు తమ జేబులు నింపుకుంటున్నారన్నారు.రాష్ట్రంలో అనేక సమస్యలు నెలకొని ఉన్న నరేంద్ర మోడీని ఆనందపంచడానికి రాష్ట్ర ప్రభుత్వం 300 కోట్ల రూపాయలు యోగా పేరుతో ఖర్చు చేసిందని,రాయలసీమ జిల్లాల్లో పెండింగులో ఉన్న నీటి ప్రాజెక్టులను పూర్తి చేయలేని రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడో గోదారి నది బనకచర్ల నుండి నీరు తెస్తామని చెప్పడం ఉట్టికి ఎగరలేనమ్మ స్వర్గానికి నిచ్చెన లేచినట్టు ఉందని ఎద్దేవా చేశారు.కడప నుండి మదనపల్లి మీదుగా బెంగళూరుకు రైల్వే లైన్ నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డి సాహెబ్, ఆనంద్, బహుజన నాయకులు చందు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మదనపల్లి జిల్లా చేస్తామని,బీటీ కళాశాలను యూనివర్సిటీ చేస్తామని హామీ ఇచ్చారని ఏడాదికాలం గడుస్తున్నా ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. మదనపల్లి నుండి రామసముద్రం,నిమ్మనపల్లికి డబల్ రోడ్డు వేస్తామని ప్రతి ఎన్నికల్లోన హామీ ఇస్తున్నారే కానీ రోడ్డు వెడల్పు చేసిన పాపాన పోలేదన్నారు.ఇప్పటికైనా పాలకవర్గాలు స్పందించి అన్నమయ్య జిల్లా సమగ్ర అభివృద్ధికి పదివేల కోట్ల రూపాయలు నిధులు కేటాయించాలని,ఈ జిల్లాలో నెలకొన్న సమస్యలు పరిష్కారం చేయాలని లేకపోతే దశల వారి పోరాటాలకు సన్నద్ధమవుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐనాయకులుకృష్ణప్ప,మనోహర్ రెడ్డి,సాంబశివ, మురళి,కాంగ్రెస్ పార్టీనాయకులుడాక్టర్ ఎస్.కే బాషా, మహమ్మద్ షరీఫ్,ఖాదర్ బాషా,ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయం ఉద్యోగుల బదీలలల జీవో నెం.5ను రద్దుచేయాలి

– జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన గళం






**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** గ్రామ,వార్డ్ సచివాలయం ఉద్యోగులకు బదిలీలు,రేషనలైజేషన్ కోసం విడుదల చేసిన జీవో నెంబర్ – 5ను రద్దు చేయాలనీ కోరుతూ అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం భోజన విరామ సమయంలో నిరసనలు తెలియ చేసి అనంతరం డీఆర్ఓ మధుసూదాన రావుకి సచివాలయం ఉద్యోగులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ,వార్డ్ సచివాలయం ఎంప్లాయిస్ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు గుడి నాగరాజ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ జీఓ వలన సచివాలయం ఉద్యోలకు ఇబ్బందిగా మారిందని,కావున దీనిని రద్దు చేయాలని కోరారు.ఈ ప్రక్రియ వలన సచివాలయం ఉద్యోగులు సొంత మండలం మరియు మున్సిపాలిటీలలో ఉద్యోగం చేయకూడదని నిబంధన ఉందనని,దీని వలన సచివాలయం ఉద్యోగులకు చాలా ఇబ్బందిగా మారిందని తెలిపారు.సొంత మండలం, మున్సిపాలిటీలలోనే పోస్టింగ్స్ ఇవ్వాలని కోరారు.రేషనలైజషన్ ప్రక్రియ చేసిన తరువాతనే బదిలీలు చేయాలని విజ్ఞప్తి చేశారు.రేషనలైజేషన్ అనేది ఎలా చేస్తారు,ఎవరిని చేస్తారనేది స్పష్టత లేకుండా జీవోను విడుదల చేశారని,దీని వలని సీనియారిటీ వాళ్లకు నష్టం జరుగుతుందని సవరించాలని కోరారు.రేషనలిజషన్ ప్రక్రియ తరువాత మిగులు ఉద్యోగులను ఎక్కడ నియమిస్తారో స్పష్టత ఇచ్చినతరువాతనేబదిలీలు చేయాలని కోరారు.జాయినింగ్ తేదీ నుండి సర్వీసును పరిగణలోకి తీసుకోని రెండు నోషనల్ ఇంక్రి మెంట్లను ఇవ్వాలని కోరారు.ఆలస్యంగా ప్రోబేషన్ ప్రకటించి నందుకు 9 నెలలు కాలానికిఅరియర్స్‌మంజూరుచేయాలని కోరారు. అం దరికి ప్రమోషన్ ఛానల్‌కల్పించాలనికోరారు,కార్యక్రమంలోసచివాలయం ఉద్యో గుల యూనియన్‌రాష్ట్రకార్యదర్శి లక్ష్మీనారా యణ,జిల్లా ఉపాధ్యక్షులు వినోద్ కుమార్,ఏపీఎన్జీజీఓలతాలూకాఉపాధ్యక్షులుహరిప్రసాద్, లక్ష్మీప్ర సన్న, జీనత్,వేణు,యుగంధర్,అధికసంఖ్యలోసచివాలయం పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ కాలనీకి సిసి రోడ్లు మంజూరు చేయండి



**పీలేరు మేజర్ న్యూస్ :** పీలేరు రొంపిచెర్ల మార్గమధ్యంలోని ఆర్‌టి ఓ ఆఫీస్ వెనకవైపు భాగాన బోడుమల్లు వారి పల్లి గ్రామ సర్వే నెంబర్ 652/10లో జర్నలిస్టులు ఐదు సం వత్సరాలకు మునుపు వారి వారికి కేటాయి ంచిన ఇంటి స్థలాలలో ఇండ్లలనునిర్మిం చుకు న్నారు. అయితే ఈ కాలనీకు కనీస వసతులు సిమెంట్ రోడ్లు గాని, మురికి నీటి, తాగునీటి వసతి కానీ లేనందున రాత్రిపూట జర్న లిస్టులువారి విధులను ముగించుకొని ఇంటికి వెళ్లే సమయంలో చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు.రాత్రివేళఇంటినుండి బయట కురావడానికిభయపడుతున్నారు. బోడుమల్లు వారి పం చాయతీ వారు స్పందించి కనీస వసతులు ఏర్పాటు చేయాల్సి ఉంది.



# పంచాయతీ అభివృద్ధికి సహకరించండి



**పీలేరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా నియోజకవర్గ కేంద్రం పీలేరు మేజర్ పంచాయతీ అభివృద్ధికి ఉద్యోగులు, సిబ్బంది కార్మికులు సహకారం అందించాలని రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి, పంచాయతీ అభివృద్ధి కమిటీ సభ్యులు కోటపల్లి బాబు రెడ్డి పిలుపునిచ్చారు.సోమవారం పీలేరు పంచాయతీ కార్యాలయంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు వారణాసి శ్రీకాంత్ రెడ్డి అధ్యక్షతన అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయితీ పరిధిలో పనిచేస్తున్న ఉద్యో గులు కార్మికులు సమన్వయంతో వ్యవహరించి పంచా యతీ అభివృద్ధికిసహకారంఅందించాలన్నారు. 100% పన్నులు వసూలు చేసి అభివృద్ధిలో భాగస్వామ్యం కావా లని ఆయన పిలుపునిచ్చారు. క్రమం తప్పకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి పట్టణాన్ని ఆదర్శ పంచాయతీగాతీర్చిదిద్దాలని,పారిశుద్ధి కార్మికులకు ఆయన విజ్ఞప్తి చేశారు.60 వేల జనాభా ఉన్న పీలేరు పట్టణంలో ప్రజలకు సరిపడేలా తాగునీరు సరఫరా చేసి కూటమి ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి మంచి పేరు తేవాలని ఆయన పిలుపు నిచ్చారు. పంచాయతీలో పనిచేస్తున్న ఎలక్ట్రిషన్ లు ఎక్కడైనా వీధి దీపాలు వెలగలేదంటే వెంటనే స్పందించి మరమ్మతులు చేపట్టాలని ఆయన సూచించారు. పంచా యతీపరిధిలో అవసరానికి మించి పని చేస్తున్న ఉద్యోగులు కార్మికులు ఎంతమందిఉన్నారోసమాచారంఇవ్వాలనిఇన్చార్జి కార్య దర్శి లతీఫ్ ఖాన్ కు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పీలేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ పురం రామ్మూర్తి, పీలేరు ఆర్టీసీ డిపో ఎంప్లాయిస్ యూని యన్ గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనాథ్ రెడ్డి. జడ్పిటిసి మాజీ సభ్యులు మల్లెల రెడ్డి భాష, పీలేరు పట్టణ అధ్యక్షులు సురేష్‌కుమార్‌రెడ్డి(కంచిసూరి)ప్రముఖ నాయకులు పోలిశెట్టిసురేంద్ర, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జైచంద్రారెడ్డి,షామియానా జయన్న తెలుగు యువత పీలేరు నియో జకవర్గ అధికార ప్రతినిధి స్పోర్ట్స్ మల్లి, పీలేరు మండలతెలుగు యువత అధ్యక్షులు షేక్ రియాజ్, పీలేరు నియోజకవర్గ బీసీ అధ్యక్షులు వసంతల రాజా, యువ నాయకులు గుర్రం నరేష్ కుమార్ రెడ్డి,అత్తార్ చాన్ భాష, ఖాజాపీర్,షోఖత్ రైతు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రెడ్డిముని, అబ్బవరంసురేష్, నౌలాక్, షమ, పంచాయతీ కార్యాలయ సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు భరోసా ముఖ్యమంత్రి సహాయనిధి

▸ భారీగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ ▸ పేదలకు అండగా ఉండే ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ▸ రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్‌రాజు







**రాజంపేట,మేజర్‌న్యూస్ :** పేదలకు భరోసాగా ముఖ్య మంత్రిసహాయనిధి ఉపయోగపడుతుందని, కుటుంబంలో ఆరోగ్య భద్రత కోసం భారీగా ఖర్చు చేసి అనేక కుటుంబాలు అప్పులు పాలై అవస్థలు పడుతు న్నారని అలాంటి బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి సంజీవనిగా ఉపయోగపడుతుందని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. సోమవారంజడప్రసన్న 8,54,830 రూపా యలు,పి. ఇంద్రావతి4,20,806,ఎల్ సుబ్రహ్మణ్యం రాజు 57,266,సి. చలపతి 41,000, ఈశ్వరమ్మ 1,50,000, నన్నపనేని రామయ్య 40,000, అనిల్ కుమార్ 43541, షేక్ జరీనా బేగం 24346 రూపా యల సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదా రులు మాట్లాడుతూ చికిత్స కోసం అప్పులు చేసి ఇబ్బం దులు పడుతున్నామని, అలాంటి మాకు ప్రభుత్వం తర పున ముఖ్యమంత్రి సహాయ నిధి నీ అందించి అండగా నిలిచినందుకుముఖ్యమంత్రినారాచంద్రబాబు నాయు డుకి,పార్లమెంట్అధ్యక్షులుజగన్మోహన్‌రాజుకి ధన్యవాదా లు తెలియ జేస్తున్నామని వారు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలోరాజంపేట టిడిపి పట్టణ అధ్య క్షుడు సుబ్ర హ్మణ్యం నాయుడు, మాజి టిడిపి అధ్యక్షుడు, బాపనయ్య నాయుడు,క్లస్టర్ఇన్చార్జులుకొల్లి రెడ్డయ్యనా యుడుపసుపు లేటిప్రవీణ్‌కుమార్ టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి రేవూరివేణుగోపాల్‌నాగినేని నాగేశ్వరనా యుడు, టిడిపి ఉపాధ్యక్షులుసతీష్ రాజు, వెంకటేశ్వర్ల నాయుడు,కళాధర్, తాటిసుబ్బరాయుడు,యువ నాయ కులుపొందురాజు, పరశురాం నాయుడు, తేజాల ఆనంద్, పలువురుటిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.









## హిందుత్వను ప్రగాఢంగా విశ్వసించిన మహనీయుడు శ్యాం ప్రసాద్ ముఖర్జీ : బిజెపి సీనియర్ నాయకులు పులి నరేంద్ర రెడ్డి వెల్లడి

**వాల్మీకిపురం,మేజర్ న్యూస్ :** స్థానిక భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జాతీయవాద నాయకులలో ఒకరైన శ్యాంప్రసాద్‌ముఖర్జీవర్థంతినిసోమవారం జరుపు కున్నా రు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివా ళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి సీనియర్‌నాయకులుపులినరేంద్రకుమార్ రెడ్డి హాజరుకాగా జాకీర్‌హుస్సేన్,విష్ణుచైతన్య,నవీన్, ప్రసాద్,గౌతమ్, తదిత రులు హాజర య్యారు. ఈ సంద ర్భంగా పులి నరేంద్ర రెడ్డి మాట్లాడుతూ శ్యాంప్రసాద్ ముఖర్జీ ప్రముఖ జాతీయవాద నేతలలో ముఖ్యుడని, 1951లో భారతీయ జనసంఘ్ పార్టీ స్థాపించిన ముఖర్జీ ఆధునిక హిందుత్వ,హిందూ జాతీయవాదాన్ని ప్రగాఢంగా విశ్వసించాడన్నారు. హిందూ మహాసభ,రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సభ్యుడైన శ్యాం ప్రసాద్‌ముఖర్జీ,జనసంఘ్‌నిస్థాపించిదేశంలోతొలి హిందూ వాదరాజకీయపార్టీనిస్థాపించిననేతగా కీర్తి గడించాం న్నా రు. కలకత్తా విశ్వ విద్యాలయం కులపతిగా పనిచేసిన అశు తోష్‌ముఖర్జీకుమారుడైనశ్యాంప్రసాద్‌ముఖర్జీ కోల్ కత్తాలో నే ఉన్నత విద్యాభ్యాసం అభ్యసించి ప్రారంభంలో కాంగ్రెస్ వాదిగానే రాజకీయ జీవితం ఆరంభించాడ న్నారు. స్వా తంత్ర్యానికి పూర్వం జవహర్ లాల్ నెహ్రూ నేతృత్వంలోని మధ్యంతర ప్రభుత్వంలో పరిశ్రమల మంత్రిగా పనిచేశాడ న్నారు. 1949లో ఢిల్లీ ఒప్పందానికి వ్యతిరేకంగా కాంగ్రెసు పార్టీ నుంచి తప్పుకొని1951న జనసంఘ్ పార్టీనిస్థాపి ంచి,ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడిగా 1953సంవత్సరం లోమరణించేవరకుకొనసాగాడన్నారు. ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలిగా గుర్తింపు పొందాలని, ఆయన ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు.



## ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలి

– డిఆర్ఓ మధుసూదనరావు – అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించిన డిఆర్ఓ

**రాయచోటి, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలని డిఆర్ఓ మధు సూదనరావు అధికారులను ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం జిల్లా డిఆర్ఓ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం-పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్ గా పరిశీలి స్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరుశాతంపరిష్కరించాలన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాల న్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని డిఆర్ఓ పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌక ర్యాలను కల్పించిన డిఆర్ఓ ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు డిఆర్ఓ స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీ దారులుఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు :రాయచోటి మండలం గొర్లమదేడు కు



చెందిన ఫయాజ్ భాష తాను వికలాంగుడినని తనకు మూడు చక్రాల వాహనాన్ని ఇప్పించ వలసిందిగా డిఆర్ఓకు విన్నవించుకున్నారు. రాజంపేట మండలం వడ్డపల్లి గ్రామానికి చెందిన శేషమ్మ తన భర్త 2023లో చనిపోయాడని తనకు వితంతు తన పింఛనును ఇప్పించవలసిందిగా డిఆర్ఓకు విన్నవించు కున్నారు. నందలూరు మండలం పొత్తపి గ్రామానికి చెందిన సాంబశివ నాయుడు తనకు వృద్ధాప్య పింఛను ఇప్పించవలసిందిగా జిల్లా డిఆర్ఓకువిన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏడి సర్వే భరత్ కుమార్, జిఎస్డబ్ల్యూఎస్ శాఖ జిల్లా అధికారి లక్ష్మీపతి, ఎస్డిసి రాఘవేంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అన్నమయ్య జిల్లా డిఎం అండ్ హెచ్‌ఓగా డాక్టర్ లక్ష్మీనరసయ్య



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా డిఎం అండ్ హెచ్‌ఓగా డాక్టర్ లక్ష్మీనరసయ్య సోమవారం బాధ్య తలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న డిఎంఅండ్ హెచ్‌ఓ డాక్టర్ కొండయ్య పదవీ విరమణ పొందారు. ఆయన స్థానంలో కర్నూల్ ఆర్సీసీలో ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న డాక్టర్ లక్ష్మీ నరసయ్య పదోన్నతిపై అన్నమయ్య జిల్లా డిఎంఅండ్ హెచ్‌ఓ నియమితులు కావడంతో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వైద్యులను సమన్వయం చేసుకుని ప్రజలకు నాణ్యమైన, మెరుగైన వైద్యసేవలు అందించేందుకు కృషిచేస్తామని స్పష్టం చేశారు.


## విలేఖరులు కావలెను

**18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.**

**నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, ములకలచెరువు, గుర్రంకొండ, వాయల్పాడు, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, మరియు రాయచోటి నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.**

**సంప్రదించవలసిన ఫోన్ నెంబర్**

**8897594213, 9515583664**